క్లుప్తంగా

అన్నదాన పథకానికి విరాళం

ఆత్మకూరు: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి గురువారం హైదరాబాదుకు చెందిన శివ శంకర అర్జున్ రూ.1,00,116 విరాళాన్ని ఆలయ ఏ ఈఓ ఫణిదర ప్రసాద్‌కు అందజేశారు. దాతకు జ్ఞాపికను అందజేసి సత్కరించారు.

కొలనుభారతి ఆలయానికి రూ.3,41,000 ఆదాయం

కొత్తపల్లి: మండలంలో వెలసిన కొలనుభారతి దేవి దేవస్థానంలో గురువారం అంగళ్ల నిర్వహణకు బహిరంగ వేలం నిర్వహించగా రూ.3,41,000 ఆదాయం వచ్చిందని ఈఓ మోహన్ తెలిపారు. టెంకాయలు అమ్ముకొనుటకు, అక్షరాభ్యాసం పూజా సామగ్రి, మిశ్రమ బియ్యం పోగు చేసుకొనుటకు వేలాలు నిర్వహించామన్నారు. అదేవిధంగా శివపురం గ్రామంలో వెలసిన శ్రీ కాంతస్వామి ఆలయానికి చెందిన భూములను బహిరంగ వేలం వేయగా 1,69,000 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శశికుమార్, ధర్మకర్తల మండలి చైర్మన్ వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

తరిగోపుల సర్పంచ్ మృతి


నల్లబోతుల లక్ష్మమ్మ (ఫైల్)

జూపాడుబంగ్లా: మండలంలోని తరిగోపుల గ్రామ సర్పంచ్ నల్లబోతుల లక్ష్మమ్మ(70) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. 2021 ఫిబ్రవరిలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పంచాయతీ సర్పంచ్‌గా గెలుపొందారు. వైఎస్సార్‌సీపీ నాయకులు లాయర్ వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, పి.కృష్ణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, జయశేఖర్ రెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు సర్పంచ్ లక్ష్మమ్మకు నివాళులర్పించారు. ఆమె కుమారుడు బాలస్వామిని ఓదార్చారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై టీడీపీ నాయకుల దాడి

నందికొట్కూరు రూరల్ : మండల పరిధిలోని దామగట్ల గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై టీడీపీ నాయకులు దాడికి పాల్పడ్డారు. గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఆ పార్టీ కార్యకర్తలు మేకల నాగముని అనే వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై విచక్షణా రహితంగా దాడి చేయడంతో రక్త గాయాలయ్యాయి. ఈ దాడితో గ్రామంలో ప్రజలు భయబ్రాంతులకు గురి అయ్యారు.

ప్రశాంతంగా ముగిసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

నందికొట్కూరు: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, గవర్నమెంట్ హైస్కూల్‌లో జరిగిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం ఓట్లు 3, 229 మంది ఉద్యోగులు పోలింగ్‌లో పాల్గొన్నాల్సి ఉండగా ఇప్పటి వరకు 2,591 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆర్‌ఓ దాసు తెలిపారు.

మద్యం బాటిళ్ల పట్టివేత

శ్రీశైలంప్రాజెక్ట్: లింగాలగట్టు అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద గురువారం ఎన్నికల స్క్వాడ్ అధికారి సుదర్శనరెడ్డి 8 తెలంగాణ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. శ్రీశైలదేవస్థానం కళ్యాణకట్టలో పనిచేసే మంగళి శ్రీను తెలంగాణ నుంచి శ్రీశైలానికి బాటిళ్లను తరలిస్తుండగా తనిఖీ చేసి పట్టుకున్నారు. టూటౌన్ సీఐ రమేష్‌కుమార్ కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

ఆత్మకూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వాహన తనిఖీల్లో భాగంగా మండలంలోని శిశైలంలోని హటకేశ్వరం వద్ద గురువారం తనిఖీ చేస్తుండగా మద్యం పట్టుబడినట్లు శ్రీశైలం వన్‌టౌన్ సీఐ ప్రసాద్‌రావు తెలిపారు. 90 మద్యం బాటిళ్లు, 5 లీటర్ల సారా క్యాన్, తరలిస్తున్న దాసరి చిన్న వీరభద్రుడు, ఆర్తి అంకన్న, దాసరి మూగెన్నలను అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపామన్నారు.

ఆర్థిక సాయం

కొత్తపల్లి: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని ఎర్రమఠం గ్రామానికి చెందిన మాదిగ చిన్న నరసింహుడు కుటుంబానికి నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి గురువారం ఆర్థిక సాయం అందించారు. శాప్‌చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మృతుని కుటుంబానికి ఆర్థిక సాయంగా రూ.5వేలు అందించారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచు బాల ఎల్లయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటసుబ్బారెడ్డి, మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

పర్సు అప్పగింత

మహానంది: తెలంగాణ కల్వకుర్తికి చెందిన భక్తులు శైలజ, నరేష్ గురువారం మహానందీశ్వర స్వామి దర్శనార్థం వచ్చారు. ఆలయ ప్రాంగణంలో తమ పర్సును పోగొట్టుకున్నారు. ఏజేన్సీ ఉద్యోగి మురళి పర్సును వెతికి తెచ్చి ఆలయ ఏఈఓ వెంకటేశ్వరుడు ఆధ్వర్యంలో అందించడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు.

బ్యాటరీ వాహనం విరాళం



ఆత్మకూరు: శ్రీశైల దేవస్థానానికి ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు తరుపున రూ. 10 లక్షలు విలువ చేసే బ్యాటరీ వాహనాన్ని విరాళంగా అందజేశారు. గురువారం బ్యాంకు చైర్మన్ సత్య ప్రకాశ్ సింగ్ వాహనాన్ని దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజుకు అప్పగించారు.

మారిన ఆత్మకూరు రూపురేఖలు

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో పట్టణంలో అభివృద్ధి పరుగు
- నూతన ఆర్టీసీ బస్టాండు, షాదీఖానా, వైద్యశాల భవనాల నిర్మాణం
- వివిధ కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు
- త్వరలో పార్కుల ఏర్పాటుకు శ్రీకారం


ఆధునీకరించిన ఆర్టీసీ బస్టాండు ప్రాంగణం


నూతన షాదీఖానా భవనం

ఆత్మకూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో దూసుకెళ్తోంది. పట్టణంలోని 24 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు దాదాపు పూర్తయ్యాయి. అలాగే ఆర్టీసీ బస్టాండు ఆధునికీకరణ, షాదీఖానా నిర్మాణం, వైద్యశాలకు అదనపు గదులతో నేడు అభివృద్ధికి నిదర్శనంగా నిలిచాయి.

వైఎస్సార్‌సీపీ పాలనలో మున్సిపాలిటీగా..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక ఆత్మకూరును మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసింది. ప్రస్తుతం ఆత్మకూరు మున్సిపాలిటీలో ఉన్న నిధులతో పాటు ప్రభుత్వం అందించే ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు. 2019లో 14వ ఫైనాన్స్ నిధులలో 19వ వార్డులో కళాంజోరి గ్రాఫిక్ నుంచి ధర్మారెడ్డి ఇంటి వరకు రూ.5 లక్షలతో, గంగమ్మ ఇంటి నుంచి ముర్తుజావలి ఇంటి వరకు రూ.6 లక్షలతో, 2021–22లో సుభాని ఇంటి నుంచి కోనేరు పబ్లిక్ వరకు రూ.21 లక్షలతో సీసీరోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేశారు. ప్రస్తుతం ఆత్మకూరు పట్టణంలోని అభివృద్ధి పనులు తీరును పరిశీలిస్తే 14 వ ఫైనాన్స్ నుంచి 48 పనులకు రూ.3కోట్ల 78 లక్షలు, 14వ ఫైనాన్స్‌లో 60 పనులకు రూ.2 కోట్ల 70 లక్షలు, ఎస్‌ఏస్‌సీ కింద మూడు పనులకు సంబంధించి రూ.75 లక్షలు, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద 58 పనులకు రూ.కోటి 60 లక్షలు , వైఎస్సార్ అర్బన్ హెల్త్ కేంద్రానికి రూ.80 లక్షలు చొప్పున నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో పట్టణంలోని 24 వార్డుల్లోనూ సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు జరిగాయి.

ఆర్టీసీ బస్టాండు ఆధునికీకరణ

పట్టణంలో 6 దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండు పూర్తి స్థాయిలో శిథిలావస్థకు చేరింది. ప్రతిరోజూ ఈ బస్టాండు మీదుగా 50 వేలకు పైగా ప్రజలు ప్రయాణాలు సాగిస్తారు. బస్టాండు ఆవరణ లోతట్టులో ఉండటంతో వర్షం కురిసినప్పుడల్లా మోకాళ్లలోతు నీళ్లు నిలిచి ప్రయాణికులు ఇబ్బందులు పడేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1.20 కోట్లు నిధులను మంజూరు చేయడంతో బస్టాండు రూపురేఖలు మారిపోయాయి. దాదాపు 8 ప్లాట్‌ఫాంలతో పాటు నూతన సీసీ బెడ్ నిర్మించారు.

రూపురేఖలు మారిన ప్రభుత్వ వైద్యశాల

ఆత్మకూరు పట్టణంలో 10 పడకల ఆస్పత్రి శిథిలావస్థకు చేరడంతో నాడు–నేడు కింద వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాల నూతన భవనానికి రూ.4 కోట్లు నిధులను మంజూరు చేసింది. దీంతో రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేలా ప్రత్యేక ల్యాబ్‌లు, రోగులకు ప్రత్యేక బెడ్లు, వైద్యులు, రోగుల వెంట వచ్చే సహాయకులు ఉండేదుకు వీలుగా విశ్రాంతి గదులను ఏర్పాటు చేశారు. గతంలో ఇరుకు గదుల మధ్య వైద్యసిబ్బంది, రోగులు ఇబ్బందులు పడేవారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రణాళిక

వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం దాదాపు రూ.25 లక్షలతో మంచినీటి సరఫరాకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశారు. నీటి సమస్య ఏర్పడితే ఆయా కాలనీలకు ట్యాంకర్ల ద్వారానీటిని అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం పట్టణంలో ఈ ఏడాది నీటి సమస్య తలెత్తకుండా మంచినీటి సరఫరా అందించేందుకు చర్యలు తీసుకున్నారు.

షాదీఖానా ఏర్పాటుతో నెరవేరిన ముస్లింల కల

పట్టణంలో ఎన్నో ఏళ్లుగా ముస్లిం సోదరులు ఎదురుచూస్తున్న షాదీఖానా వైఎస్సార్‌సీపీ హయాంలో పూర్తి అయ్యింది. మున్సిపాలిటీలో 40 శాతానికి పైగా ముస్లిం ఉండగా షాదీఖానా లేక ఇబ్బందుపడేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాకా రూ.కోటితో నూతన భవనాన్ని నిర్మించారు. కాగా ఇటీవల షాదీఖానా విస్తరణకు రూ.2కోట్లు మంజూరు చేసింది. అయితే ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పనులు నిలిచిపోయాయి. షాదీఖానా పూర్తి కావడంతో ముస్లింలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మెరుగైన సౌకర్యాలు కల్పించారు



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఆత్మకూరు రూపురేఖలు మారాయి. పట్టణంలో ఆర్టీసీ బస్టాండు, షాదీఖానా, వైద్యశాల ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు. ఆసుపత్రి మెరుగుపడటంతో ఆత్మకూరు మున్సిపాలిటీతో పాటు చెంచుగూడేలు, కొత్తపల్లి, పాములపాడు మండలాల ప్రజలు కూడా వస్తున్నారు.

– వరాల మాలిక్, ఆత్మకూరు

సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించారు



ఆత్మకూరు మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పలు అభివృద్ధి పనులతో పాటు అన్ని వార్డులో డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్లను వేగంగా పూర్తి చేశారు. గతంలో రహదారులు లేక ఇబ్బందులు పడ్డ ప్రజలు నూతన సీసీ రోడ్లతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

– వెంకటేశ్వర్లు, ఆత్మకూరు

ఆహ్లాదం కోసం పార్కుల ఏర్పాటు

పట్టణంలో ఆహ్లాద వాతావరణం కోసం పార్కులు ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందుకోసం ముందస్తుగా స్థలాన్ని మున్సిపల్ అధికారులు అన్వేషిస్తున్నారు. ఇప్పటికే ఏ ఏ కాలనీల్లో పార్కులు ఏర్పాటు చేయాలని, ఇందుకు ఎంత నిధులు ఖర్చవుతాయి, తదితర విషయాలపై మున్సిపల్ అధికారులు ప్రతిపాదనలు పూర్తి చేసి సంబంధిత అధికారులకు నివేదికలు పంపేందుకు సిద్ధంగా ఉంచారు.

టీడీపీ కుట్ర వల్లే పథకాల నిలిపివేత


మాట్లాడుతున్న శ్రీశైలం నియోజకవర్గ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి

ఆత్మకూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలను టీడీపీ కుట్ర వల్లే ఎన్నికల కమిషన్ నిలిపివేసిందని శ్రీశైలం నియోజకవర్గ నాయకుడు శిల్పా కార్తీక్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆత్మకూరు పట్టణంలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు యథావిధిగా లబ్ధిదారులకు చేరుతుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం టీడీపీ వారు వేసిన పిటిషన్‌ను ఈసీ పరిగణలోకి తీసుకొని సంక్షేమ పథకాలను ఆపడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తనకు కొమ్ముకాస్తున్న నిమ్మగడ్డ రమేష్‌తో ఏపీలో అమలవుతున్న సంక్షేమ పథకాలను అమలు గాకుండా ఈసీకి ఫిర్యాదు చేశారన్నారు. ఈసీ ఆ పిటిషన్‌ను పరిగణలోకి తీసుకొని సంక్షేమ పథకాలను నిలిపివేసేలా చర్యలు తీసుకోవడం బాధాకరమన్నారు. టీడీపీ కుట్రను ప్రజలు గమనించి ఈనెల 13వ తేదీన ఓటుతో బుద్ధి చెబుతారన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డికి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలను గెలిపించాలని కోరారు.

ఎమ్మెల్యే శిల్పాతోనే నియోజకవర్గ అభివృద్ధి


డమ్మీ ఈవీఎంలతో ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న లింగాలగట్టు నాయకులు

ఆత్మకూరు : శ్రీశైలం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎం.ఏ.రజాక్ తెలిపారు. గురువారం శ్రీశైలంలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే శిల్పా సోదరి తిలోత్తమ రెడ్డి హాజరయ్యారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఒక ఓటు ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డికి, మరో ఓటు ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి ఫ్యాన్ గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు టీఎండి రఫీ, విష్ణు, ప్రభావతి, సవమ్మ ,కోటమ్మ , రవికుమార్, ఏడుకొండలు, అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంప్రాజెక్ట్: లింగాలగట్టు గ్రామంలో 27వ బూత్ పరిధిలో వైఎస్సార్‌సీపీ నాయకులు మీనిగ చెన్నయ్య, నల్లబోతుల శ్రీను ప్రచారం చేశారు. లింగాలగట్టు అభివృద్ధికి తోడ్పడిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, ఎంపీ పోచాని గెలిపించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీకి గిరిజన ప్రజా సమాఖ్య సంపూర్ణ మద్దతు


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాజు నాయక్


వెలుగోడు: ఐదేళ్ల పాలనలో గిరిజనులకు చేసిన వైఎస్సార్‌సీపీకి తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తెలిపారు. టీడీపీ పాలనలో గిరిజనులు అణిచివేతకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలో జమ్మినగర్ తండాలో వైఎస్సార్‌సీపీ శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి గిరిజనులపైన ప్రేమ చూపుతూ జమ్మి నగర్ తండాకు విలేజ్ అర్బన్ హెల్త్ క్లినిక్, కళ్యాణ మండపానికి భూమి పూజ, ఉచితంగా వాటర్ ప్లాంట్, సిసి రోడ్లు, శ్మశాన వాటిక, ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి గిరిజనులకు మరింత అభ్యున్నతికి కృషి చేశారన్నారు. మరోసారి గిరిజనులు ఐక్యమత్యంగా ఉండి తండా అభివద్ధి కోసం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని గెలిపించుకుంటామని తెలిపారు. సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, వైస్ ఎంపీపీ కోడావత్ శంకర్ నాయక్, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ శంకర్ నాయక్, ఎస్టీ సెల్ విక్రం సింహా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే ముస్లిం మైనార్టీల సంక్షేమం


మాట్లాడుతున్న మోమిన్ అహ్మద్ హుసేన్, చిత్రంలో డీఎస్ హబీబుల్లా

మహానంది: ముస్లిం, మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మోమిన్ అహ్మద్ హుసేన్ అన్నారు. గాజులపల్లె గ్రామంలో గురువారం రాత్రి ఎన్నికల పరిశీలకులు డీఎస్ హబీబుల్లాలతో కలసి ముస్లింలతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల అభివృద్ధిని కాంక్షిస్తూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. సీఎం జగన్ ముస్లింలకు రాష్ట్ర స్థాయిలో డిప్యూటీ సీఎంతో పాటు అనేక పదవులు కల్పించి రాజకీయంగానే కాకుండా ఆర్థికంగా అభివృద్ధికి పాటుపడ్డాడన్నారు. కూటమి పేరుతో పొత్తులతో వస్తున్న బీజేపీ, టీడీపీ, జనసేనల మాయమాటలను నమ్మవద్దన్నారు. టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఎన్నికలప్పుడు మాత్రమే ప్రజల మధ్యకు వస్తారని, సీజనల్ పొలిటికల్ లీడర్ల మాటలు నమ్మితే మోసపోతామన్నారు. ఎన్నికల్లో ముస్లిం సోదరులు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు డీఎస్ హబీబుల్లా, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గాజులపల్లె కిట్టు, సీనియర్ నేత కొండా మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నను దర్శించుకున్న మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి


మద్రాసు హైకోర్టు జడ్జి దంపతులకు స్వాగతం పలుకుతున్న దేవస్థాన అధికారులు

ఆత్మకూరు: శ్రీశైల శ్రీ భ్రమరాంబామల్లికార్జున స్వామిఅమ్మవార్లను మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి వి.శివజ్ఞానము దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. గురువారం మల్లన్న దర్శనార్థం ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి ఆలయ రాజగోపురం వద్ద ఏ ఈఓ మోహన్ , పర్యవేక్షకులు వేంకటేశ్వర రావు, అర్చక స్వాములు, వేదపండితులు ఆలయ సంప్రదాయం ప్రకారంగా స్వాగతం పలికారు. స్వామి, అమ్మవార్లకు పూజల నిర్వహించుకున్న అనంతరం అమ్మవారి ఆలయం వద్ద గల ఆశీర్వచన మండపంలో వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేస్తాం

- ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి
- సంక్షేమం, అభివృద్ధికి మళ్లీ పట్టం కట్టండి
- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్‌తో కలసి మిడుతూరు మండలంలో ప్రచారం


చౌట్కూరు ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

మిడుతూరు: మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల లోపు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో నియోజకవర్గానికి తీసుకువచ్చి మిడుతూరు మండలంలో ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయిస్తానని ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రం మిడుతూరుతో పాటు ఉప్పలదడియ, కలమందలపాడు, కడుమూరు, 49–బన్నూరు, చౌట్కూరు, గుడిపాడు, దేవనూరు, ఖాజీపేట, చింతలపల్లి, నాగలూటి, పైపాలెం తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నందికొట్కూరు అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే నాయకులు దోచుకోవడం తప్పా ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూరదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమిల కమిటీ పేరుతో నాయకులు జేబులు నింపుకున్నారని గుర్తు చేశారు. ఓ టీడీపీ నేత తెలంగాణలో ఎస్సీల భూములు ఆక్రమించుకొని కోట్లకు పడగలెత్తారని, అదేవిధంగా గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన ఓ నాయకుడు అక్రమ సారా, అటవీ సంపద (టేకు, ఎర్రచందనం)ను కొల్లగొట్టి ధనార్జనే ధ్యేయంగా సంపాదించారని విమర్శించారు. అలాంటి నాయకులను నమ్మి మోసపోవద్దని ఓటర్లను హెచ్చరించారు. ప్రస్తుతం ఎన్నికల్లో సంక్షేమం, అభివృద్ధి చేపట్టిన జగనన్నకు ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు.

ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమం, అవినీతి రహిత పాలనకు ఆకర్షితుడినై రాజకీయాల్లో సేవా చేయాలని వచ్చానని..ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మీ కష్టాలను నా భుజస్కందాలపై వేసుకొని తీరుస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్ అన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపింయచాలని కోరారు. కార్యక్రమంలో నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే తనయుడు చంద్రమౌళి, జెడ్పీటీసీ సభ్యుడు పర్వత యుగంధర్‌రెడ్డి, సహకార సొసైటీ అధ్యక్షుడు నాగ తులసిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నబిరసూల్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి, జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ మౌలా, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, ఎంపీటీసీ నాగేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు మదార్‌సాహెబ్, జీవరత్నం, భూదేవి, రామచంద్రుడు, నాయకులు శంకర్ రెడ్డి, హిదాయతుల్లా, మల్లు శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం


బ్రాహ్మణకొట్కూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న శ్రీలతారెడ్డి


పడమర వనుములపాడులో ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ బైరెడ్డి శివారెడ్డి


16వ వార్డులో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి


80బన్నూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ సువర్ణమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు


అల్లూరులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


కొక్కెరంచలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం


జూటూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ నాయిని సావిత్రమ్మ, నాయకులు


పెంచికలపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు బషీర్ అహ్మద్, నాయకులు

జూపాడుబంగ్లా: ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకుందామని నందికొట్కూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్ సతీమణి డాక్టర్ శ్రీలతారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని పి.లింగాపురం గ్రామంలో గురువారం పార్టీ జేసీఎస్ మండల కన్వీనర్, సర్పంచ్ నాగార్జునరెడ్డి అధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే మండలంలోని మండ్లెం, కనకయ్యకొట్టాల, తూడిచెర్ల, 80బన్నూరు, తర్తూరు, పారుమంచాల, భాస్కరాపురం, పోతులపాడు, జూపాడుబంగ్లా, తాటిపాడు, తంగడంచ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇళ్లిళ్లు తిరిగి ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ తిరుమలేశ్వరరెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ, సొసైటీ చైర్మన్ వెంకటరమణ, డాక్టర్ వందన, ఆనంద్‌రజక, దొడ్డాసుధాకర్, ఉపసర్పంచ్‌చెన్నారెడ్డి, కోట్లగోపాల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, దినేష్, హరికృష్ణ, సూదిరెడ్డిరమేష్‌రెడ్డి, తరుణ్‌కుమార్‌రెడ్డి, జంగాలసుంకన్న, నరసింహయాదవ్, రామకృష్ణ, ఎల్లారెడ్డి, మహేశ్వరమ్మ, పల్లెగోపాల్ రెడ్డి, గొల్లగోవిందు, తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందికొట్కూరు రూరల్ : నియోజకవర్గ ప్రజలు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్‌ను గెలిపించాలని ఆయన సతీమణి డాక్టర్ శ్రీలతారెడ్డి, మేనకోడలు వందనారెడ్డి కోరారు. గురువారం మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో వారు వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సతీష్‌రెడ్డి, సర్పంచ్ మరియమ్మ, జెడ్పీటీసీ కరిమున్నిసా, జేసీఎస్ కన్వీనర్ ఓంకార్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరెడ్డి, అక్బర్‌బాషా తదితరులు పాల్గొన్నారు. అలాగే అల్లూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు రవీంద్రనాయుడు, శేషన్న, వెంకటస్వామి, పాపన్న, తదితరులు పాల్గొన్నారు.

పగిడ్యాల: మండలంలోని పడమర వనుములపాడు గ్రామంలో డాక్టర్ బైరెడ్డి శివారెడ్డి నిర్వహించిన ప్రచారంలో అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శివారెడ్డి ఇంటింటిని సందర్శించి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని ఈవీఎం మిషన్‌లో ఉండే గుర్తులపై అవగాహన కల్పించారు. అలాగే పగిడ్యాల దేవనగర్ కాలనీ, సీఎస్‌ఐ కాలనీలల్లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో, పడమర ప్రాతకోట గ్రామంలో సచివాలయ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో గడప గడప ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ సర్పంచ్ మద్దిలేటి, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగశేనారెడ్డి, శేఖర్‌రెడ్డి, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బోయ మధు పాల్గొన్నారు.

కొత్తపల్లి: మండల పరిధిలోని కొక్కెరంచ, గోకవరం పంచాయతీలోని మజర గ్రామైన బట్టువారిపల్లె గ్రామాలలో సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రవీంద్రారెడ్డి, మునిరంగ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టి.జయరాం, నాగరత్నం, భాస్కర్‌రాజు, నాగశేషులు, జయరాం గౌడ్‌లు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మొద్దు

నందికొట్కూరు: చంద్రబాబు మోస పూరిత హామీలను నమ్మి మోసపోవద్దని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 16వ వార్డులో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందన్నారు. సీఎం వైఎస్ జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే ఫ్యాన గుర్తుకు ఓటు వేసి మళ్లీ జగనన్న సీఎం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్లు రవూఫ్, ఆశోక్, వైఎస్సార్‌సీపీ నాయకులు చింత విజ్జి, రమేష్, బాండ్స్ శ్రీను, రమణ, ల్యాబ్ రవి, రాజుగౌడ్, రాజు, సురేష్‌గుప్తా, శంకర్‌రావు, నాగేంద్ర, శంకర్‌యాదవ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే ఎస్సీల అభ్యున్నతి


ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని నినాదాలు చేస్తున్న దళిత నాయకులు

జూపాడుబంగ్లా: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే దళితుల అభ్యున్నతి సాధ్యమని జిల్లా ఎస్సీ,ఎస్టీ సెల్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దిలీప్‌రాజు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు చరణ్, దళిత నాయకులు వెంకటేష్, ఏసన్న తెలిపారు. మండలంలోని 80బన్నూరు, పి.లింగాపురం, తరిగోపుల, జూపాడుబంగ్లా తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలని గెలిపించాలని కోరారు. వారు మాట్లాడుతూ ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా అని పేర్కొన్న చంద్రబాబు దళితద్రోహి అన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఆయనకు బుద్ధి చెప్పాలన్నారు.